యాదవ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

ఎంవీపీకాలనీ: యాదవ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో జులై 5న యాదవ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల అందజేయనున్నట్టు సంఘం కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల పరిధిలో 10వ తరగతిలో 500 పైగా, ఇంటర్‌లో 900 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఈ పురస్కారాలకు అర్హులు. ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు 81434 46565 నంబరును సంప్రదించాలన్నారు.

ఏపీఎల్ రన్‌రంగం

- మరో రెండు రోజుల్లో వైఎస్సార్ స్టేడియంలో ధమాకా
- ఈసారి మూడు వేదికల్లో ఏపీఎల్ లీగ్

శశికాంత్

విశాఖ స్పోర్ట్స్: క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) ఐదో సీజన్‌కు తెరలేవనుంది. కప్‌ను కైవసం చేసుకునేందుకు ఏడు జట్లు సిద్ధమవగా.. మంగళవారం రాత్రి వైఎస్సార్ స్టేడియం ఫ్లడ్‌లైట్ల వెలుతురులో తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈసారి తొలిసారిగా ఏపీఎల్ మ్యాచ్‌లను మూడు వేదికల్లో నిర్వహించేందుకు నిర్వాహక కమిటీ ఏర్పాట్లు చేసింది.

మూడు వేదికల్లో మ్యాచ్‌లు

లీగ్ దశలో మొదటి ఫేజ్ మ్యాచ్‌లు విశాఖ వేదికగా ఈ నెల 14వ తేదీ వరకు జరగనున్నాయి. ఇక్కడ మొత్తం 11 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఆ తర్వాత తొలిసారిగా కడప స్టేడియంలో 9 మ్యాచ్‌లు, మంగళగిరి స్టేడియంలో 8 మ్యాచ్‌లు జరగనున్నాయి. మంగళగిరి వేదికగా నాకౌట్ పోటీలు నిర్వహించి, జూన్ 30న ఈ సీజన్‌కు ముగింపు పలకనున్నారు.

రెండో టైటిల్ ఎవరిదో?

ఏపీఎల్‌లో ఇప్పటి వరకు జరిగిన నాలుగు సీజన్ల లోనూ ప్రతిసారీ కొత్త జట్టు విజేత నిలిచింది. కోస్టల్ రైడర్స్ మాత్రమే రెండుసార్లు ఫైనల్‌కు చేరి, 2022లో విజేతగా నిలిచింది. 2023లో రాయలసీమ కింగ్స్, 2024లో వైజాగ్ వారియర్స్ చాంపియన్లగా నిలవగా.. ప్రస్తుతం తుంగభద్ర వారియర్స్ డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. గత సీజన్‌లో వైజాగ్ వారియర్స్‌ను విజేతగా నిలిపిన స్థానిక స్టార్ క్రికెటర్ కేఎస్ భరత్ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడమే కాకుండా, ఈ సీజన్ ఏపీఎల్‌కు దూరం కావడం గమనార్హం.

రూ.16.25 లక్షలతో శశికాంత్ టాప్: గత సీజన్లలో అశ్విన్ హెబ్బార్, హనుమ విహారి, నితీష్ కుమార్ రెడ్డి, అవినాష్‌లు అత్యధిక ధరకు అమ్ముడుపోగా.. ప్రస్తుత సీజన్‌లో స్థానిక ఆటగాడు కేవీ శశికాంత్‌ను రూ.16.25 లక్షల భారీ మొత్తానికి డిఫెండింగ్ చాంపియన్ తుంగభద్ర వారియర్స్ దక్కించుకుంది. గత సీజన్లలో గిరినాథ్, హేమంత్, అశ్విన్, హనుమ విహారి 'మోస్ట్ వేల్యుబుల్ ప్లేయర్స్'గా నిలిచారు.

గత సీజన్ రికార్డులు

గత సీజన్‌లో అభినవ్ 269 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. హనుమ విహారి, అశ్విన్ హెబ్బార్, మహీప్ కుమార్, రషీద్ (ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్నందున అందుబాటులో లేడు) తర్వాత స్థానాల్లో నిలిచారు. సిక్సర్ల విషయానికొస్తే అశ్విన్ అత్యధికంగా 25 సిక్సర్లు, రోహిత్ 20 సిక్సర్లు బాదారు. బౌలింగ్‌లో సత్య నారాయణ, శశికాంత్‌లు చెరో 14 వికెట్లతో రాణించారు. ఈసారి వైజాగ్ వారియర్స్, రాయలసీమ కింగ్స్, ఉత్తరాంధ్ర లయన్స్, బెజవాడ టైగర్స్ వంటి 7 ఫ్రాంచైజీల మధ్య జరగబోయే ఈ పోరులో ఎవరు అత్యధిక పరుగులు, వికెట్లు సాధిస్తారో చూడాలి.

రోబోటిక్ సర్జరీతో మెరుగైన క్యాన్సర్ వైద్యం

ఎన్టీపీసీ సింహాద్రి హెడ్ అయస్కాంత్ జెనా

అగనంపూడి: అగనంపూడిలోని హోమీబాబా క్యాన్సర్ ఆస్పత్రి, పరిశోధనా సంస్థ 12వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ హెడ్ అయస్కాంత జెనా మాట్లాడుతూ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా క్యాన్సర్ రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఎన్టీపీసీ సహకరిస్తుందని తెలిపారు. ఆస్పత్రితో రోబోటిక్ సర్జరీ యూనిట్, 3 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం ఒప్పందాలు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆస్పత్రి డైరెక్టర్ డా. ఉమేష్ మహంతశెట్టి మాట్లాడుతూ 12 ఏళ్లలో క్యాన్సర్ సంరక్షణలో సంస్థ విశేష పురోగతి సాధించిందన్నారు. ఆధునిక వైద్య సాంకేతికత, డయాగ్నస్టిక్ సదుపాయాలతో సమగ్ర చికిత్స అందిస్తున్నామని తెలిపారు. చికిత్సతో పాటు పునరావాసం, మానసిక మద్దతు కూడా సమగ్ర క్యాన్సర్ సంరక్షణలో భాగమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా 'ప్రేరణ' పేరుతో క్యాన్సర్ బాధితులు, రోగం నుంచి కోలుకున్న వారు, వైద్యులు, సహాయకులతో ఒక ప్రత్యేక గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది రోగుల్లో మానసిక ధైర్యం పెంపొందించేందుకు నెలవారీ సమావేశాలు నిర్వహిస్తుందని వివరించారు. అలాగే నాల్గవ వార్షిక క్యాన్సర్ కాంగ్రెస్ కూడా నిర్వహించారు. ఇందులో అంతర్జాతీయ క్యాన్సర్ నిపుణులు డాక్టర్ శైలేష్ వి శ్రీఖండే, వైస్ అడ్మిరల్ ఆర్తి సారిన్ పాల్గొని ఆధునిక క్యాన్సర్ చికిత్స విధానాలు, రోబోటిక్ సర్జరీ, రేడియోథెరపీ వంటి అంశాలపై చర్చించారు. ఈ సదస్సుకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, పశ్చిమ బెంగాల్ నుంచి సుమారు 150 మంది వైద్య నిపుణులు, పీజీ విద్యార్థులు, సీనియర్ రెసిడెంట్లు హాజరయ్యారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీపీసీ విశాఖ హెడ్ అయస్కాంత జెనా, క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ మహంత

జాతీయ రహదారిపై 79 కిలోల గంజాయి పట్టివేత

ఐదుగురు అరెస్టు

సబ్బవరం: మండలంలోని అనకాపల్లి-ఆనందపురం జాతీయ రహదారిపై ఉన్న మర్రిపాలెం టోల్‌ప్లాజా వద్ద గంజాయి తరలిస్తున్న ముఠాను సబ్బవరం పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో 79 కిలోల గంజాయితో పాటు రెండు వాహనాలు, ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని ఐదుగుర్ని అరెస్ట్ చేశారు. వివరాలను పరవాడ డీఎస్పీ బి. మోహనరావు, సబ్బవరం సీఐ జి. రామచంద్రరావుతో కలిసి శనివారం సాయంత్రం సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్. సుదర్శన్, అబీబీ ఖాన్, హుస్సేన్ ఖాన్.. విశాఖ చేరుకుని, అప్పటికే విశాఖ చేరుకున్న మధ్య ప్రదేశ్‌కు చెందిన లఖన్ బేరాగి, కమల్ ప్రజాపత్‌లతో కలిసి ఒడిశా రాష్ట్రంలోని కంధమాల్ జిల్లా కుల్బాని ప్రాంతానికి వెళ్లారు. అక్కడ కులాన్, కలియా అనే వ్యక్తుల వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి, రెండు వాహనాల్లో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు తరలించేందుకు బయలుదేరారు. ఈ క్రమంలో సబ్బవరం పోలీసులకు అందిన సమాచారంతో సీఐ జి. రామచంద్రరావు ఆధ్వర్యంలో పోలీసులు మర్రిపాలెం టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో నిందితులను అదుపులోకి తీసుకుని, నాలుగు గోనె సంచుల్లో ఉన్న 79 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే గంజాయి రవాణాకు ఉపయోగించిన ఒక టెంపో, ఒక కారును సీజ్ చేశారు. నిందితుల వద్ద నుంచి ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.3.95 లక్షలు కాగా, వాహనాలతో కలిపి మొత్తం ఆస్తుల విలువ రూ.7.75 లక్షల వరకు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ సింహాచలం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి, నిందితులతో డీఎస్పీ మోహనరావు

మూడో అంతస్తు నుంచి జారిపడి యువతి మృతి

గోపాలపట్నం: ఓ అపార్ట్‌మెంట్ మూడో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి ఓ యువతి మృతి చెందింది. ఎయిర్‌పోర్ట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జీవీఎంసీ 52వ వార్డు పరిధిలోని మర్రిపాలెం వుడా లేఅవుట్‌లోని 'మాధవ్ రెసిడెన్సీ'లో కిషోర్ కుమార్ పటేల్ తన కుటుంబంతో కలిసి నివాసముంటున్నాడు. శుక్రవారం రాత్రి ఆయన కుమార్తె పాలక్ పటేల్ (17) చెత్తను బయట పారవేయడానికి మూడో అంతస్తు నుంచి ప్రయత్నించింది. ఆ సమయంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి సెల్లార్‌లో ఉన్న వాచ్‌మన్ రేకుల షెడ్‌పై పడిపోయింది. భారీ శబ్దం రావడంతో అప్రమత్తమైన వాచ్‌మన్ వెంటనే గమనించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. తీవ్రంగా గాయపడిన బాలికను వెంటనే సమీపంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ యువతి మృతి చెందింది. మృతురాలు సీఏ చదువుతున్నట్లు సమాచారం. ఆమెకు సోదరుడు ఉన్నాడు. శనివారం తండ్రి కిషోర్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎయిర్‌పోర్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఇరాన్‌పై అమెరికా యుద్ధం ఆపాలి

డాబాగార్డెన్స్: ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేపడుతున్న యుద్ధ చర్యలను ఖండిస్తూ, ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాలపై వామపక్ష పార్టీలు శనివారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించాయి. అమెరికా చెప్పినట్టు మోదీ ఆడుతూ దేశ కీర్తిని దిగజార్చారని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఇరాన్ ప్రజలు అమెరికా, ఇజ్రాయిల్ చర్యలకు గట్టి ప్రతిస్పందన ఇచ్చారని అన్నారు. ఎన్నికల అనంతరం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరగడం వల్ల ప్రజలపై అదనపు భారం పడిందని విమర్శించారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె. లోకనాథం మాట్లాడుతూ చమురు వనరులపై ఆధిపత్యం కోసం అమెరికా చేపడుతున్న యుద్ధాలు ప్రపంచ దేశాలపై ప్రభావం చూపుతున్నాయన్నారు. ఇరాన్‌పై దాడుల కారణంగా భారత ఆర్థిక, పారిశ్రామిక రంగాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. సీపీఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) ప్రాంతీయ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, ఎంసీపీఐ నాయకుడు ఎం. పట్నాయక్, సీపీఐఎంఎల్ (ప్రజాపోరు) జిల్లా కార్యదర్శి కె. దేవసహాయం తదితరులు మాట్లాడుతూ సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు మాట్లాడుతూ ఈ నెల 9న ఆర్టీసీ కాంప్లెక్స్‌లోని గురజాడ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించనున్నట్లు తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే రహ్మాన్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బి.పద్మ, కార్యదర్శి వర్గ సభ్యుడు కృష్ణారావు, సీపీఐ మాజీ ఎమ్మెల్యే మానం ఆంజనేయులు, బేగం, సత్యనారాయణ పాల్గొన్నారు.

'శోధన' పరిశ్రమలో కార్మికుడి మృతి

పరవాడ: జేఎన్ ఫార్మాసిటీలోని 'శోధన' పరిశ్రమలో పనిచేస్తున్న బిహార్ రాష్ట్రానికి చెందిన కార్మికుడు రామ్‌బాలిరాయ్ (50) అస్వస్థతకు గురై శుక్రవారం రాత్రి మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. మూడు రోజుల క్రితమే విధుల్లో చేరిన ఆయన.. శుక్రవారం సాయంత్రం షిఫ్ట్ ముగించుకుని ఇంటికి వెళ్లే క్రమంలో పరిశ్రమ క్యాంటిన్ వద్ద ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తోటి కార్మికులు వెంటనే పరవాడలోని ప్రైవేటు ఆసుపత్రికి, ఆపై మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన అనారోగ్యంతోనే మృతి చెందినట్లు యాజమాన్యం చెబుతోంది. కాగా ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మృతికి గల కారణాలు పోస్టుమార్టంలో తేలనున్నాయని, ప్రస్తుతానికి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఆర్.మల్లికార్జునరావు తెలిపారు.

మృతుడు రామ్ బాలిరాయ్

ఉక్కునగరంలో కాంట్రాక్ట్ కార్మికుడి మృతి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుడు మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు వివరాలివి. స్టీల్‌ప్లాంట్ ఎస్ఎంఎస్-1 టీపీ బేలో పనిచేస్తున్న సుదామ కాంత పట్నాయక్ (54) శనివారం మధ్యాహ్నం విధుల విరామం అనంతరం భోజనానికి వెళ్తుండగా అకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. సహచరులు వెంటనే ఆయనను స్టీల్‌ప్లాంట్ ప్రాథమిక చికిత్సా కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ఉక్కు జనరల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విషయమై కార్మిక నాయకులు సంబంధిత కాంట్రాక్టర్‌తో చర్చించగా, మృతుడి కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సహాయం అందించేందుకు ఆయన అంగీకరించినట్లు తెలిపారు.

సుదామ కాంత (ఫైల్)

ఓటర్ల జాబితా సవరణలో నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్

మహారాణిపేట: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, తప్పులు దొర్లితే ఎన్నికల సంఘం నేరుగా సస్పెన్షన్ వేటు వేస్తుందని కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ అధికారులను హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ఎలక్షన్ డీటీలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు ఇప్పటి నుంచే 'ఎలక్షన్ మోడ్'లోకి రావాలని, రానున్న 45 రోజులు అత్యంత కీలకమని చెప్పారు. పొరపాట్లకు తావులేకుండా బీఎల్‌వో స్థాయి నుంచి క్షేత్రస్థాయి పరిశీలన జరగాలన్నారు. ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఓ డిప్యూటీ కలెక్టర్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. అధికారులు సర్ ప్రక్రియ ప్రాధాన్యతను ఇప్పటికైనా అర్థం చేసుకుని, నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఎవరూ ఇబ్బందులు పడకుండా ఉండాలంటే ఈ రోజు నుంచే సరైన ప్రణాళికతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్‌వో విశ్వేశ్వర నాయుడు, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధురి, ఎన్నికల పర్యవేక్షకులు శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి క్రీడా శిబిరాలు

సీతంపేట: జీవీఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు ఘనంగా ముగిశాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ నగర పరిధిలోని 10 జోన్లలో మే 25 నుంచి జూన్ 5 వరకు ప్రతిరోజూ ఈ శిబిరాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు. పిల్లల శారీరక, మానసిక వికాసం కోసం అనుభవజ్ఞులైన కోచ్‌ల ఆధ్వర్యంలో సుమారు 12 వేల మంది విద్యార్థులకు వివిధ క్రీడాంశాలలో శిక్షణ ఇచ్చామన్నారు. శిబిరంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా డైట్ కూడా అందజేశామని కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ పరిధిలో అన్ని జోన్లలో జరిగిన ముగింపు కార్యక్రమాల్లో నగర ఎమ్మెల్యేలు పాల్గొని విద్యార్థులను, శిక్షణ నిపుణులను, క్రీడా సంఘాల ప్రతినిధులను అభినందించారన్నారు.

స్పా సెంటర్‌పై దాడి

బీచ్‌రోడ్డు: పాత జైల్ రోడ్డులోని నియో వెల్‌నెస్ థాయ్ స్పా సెంటర్‌పై శనివారం టాస్క్‌ఫోర్స్, మూడో పట్టణ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. స్పా ముసుగులో అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయనే సమాచారంతో ఈ దాడులు చేపట్టారు. దాడిలో నిర్వాహకులతో పాటు ఇద్దరు విటులు, ఆరుగురు యువతులను అదుపులోకి తీసుకున్నారు. వారిని మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME సెంటర్, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్, మహారాణిపేట, విశాఖపట్నం జిల్లా - 530002, ఫోన్: 0891-2500458

స్వాధీనతా ప్రకటన సెక్షన్ 13(4) ప్రకారం

(Rule 8(1)) (చర & స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ జయంతి ఇంజినీరింగ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : తాడి మోహన కృష్ణ,** డి.నెం.7-15-21, శ్రీనిధి వీధి, పాత గాజువాక, విశాఖపట్నం జిల్లా - 530026. **శ్రీ తాడి మోహన కృష్ణ (మేనేజింగ్ పార్ట్‌నర్),** తండ్రి : తాడి దేముళ్ళ నాయుడు, డి.నెం.7-15-21, శ్రీనిధి వీధి, పాత గాజువాక, విశాఖపట్నం జిల్లా - 530026. **శ్రీ పీలా విజయ్ సూర్య ప్రకాష్ రావు (పార్ట్‌నర్),** తండ్రి : పీలా రాము నాయుడు, డి.నెం.7-15-21, శ్రీనిధి వీధి, పాత గాజువాక, విశాఖపట్నం జిల్లా - 530026. వారు **తేది.23.03.2026** నాటికి చెల్లించవలసిన బకాయి **క్యాష్ క్రెడిట్ (సిసి) లోన్ ఖాతా నెం.65240018919 నకు రూ.11,72,435/-** (అక్షరాల పదకొండు లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) మరియు **టెర్మ్ (టిఎల్) లోన్ ఖాతా నెం. 40382060942 నకు రూ.8,56,104/-** (అక్షరాల ఎనిమిది లక్షల యాభై ఆరు వేల నూట నాలుగు రూపాయలు మాత్రమే) **సరాసరి మొత్తం బకాయి రూ.20,28,539/-** (అక్షరాల ఇరవై లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది: 24.03.2026** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.23-03-2026న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.01-06-2026న లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.23.03.2026** నాటికి చెల్లించవలసిన బకాయి **క్యాష్ క్రెడిట్ (సిసి) లోన్ ఖాతా నెం.65240018919 నకు రూ.11,72,435/-** (అక్షరాల పదకొండు లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) మరియు **టెర్మ్ (టిఎల్) లోన్ ఖాతా నెం. 40382060942 నకు రూ.8,56,104/-** (అక్షరాల ఎనిమిది లక్షల యాభై ఆరు వేల నూట నాలుగు రూపాయలు మాత్రమే) **సరాసరి మొత్తం బకాయి రూ.20,28,539/-** (అక్షరాల ఇరవై లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) (ఏవైనా చెల్లింపులు ఉన్నచో మినహాయించబడును) + **తేది.24.03.2026** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత & హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఆస్తుల షెడ్యూలు

పార్ట్-1: మెస్సర్స్ జయంతి ఇంజినీరింగ్‌లోని స్టాక్స్, బుక్ డెట్స్, రావలసిన బకాయిలు, కంజూమబుల్ స్టోర్స్, స్పేర్స్ మరియు హైపోథికేట్‌చేయబడిన చరాస్తులు & ప్లాంట్ మరియు మెషినరీతో సహా అన్ని రకాల హైపోథికేట్ చేయబడిన చరాస్తులు మరియు ప్రస్తుత ఆస్తులు.

టైటిల్ డీడ్‌ల డిపాజిట్‌లకు సంబంధించిన ఆస్తి వివరములు

పార్ట్-2: విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం, లంకెలపాలెం సబ్ రిజిస్ట్రీ, పరవాడ గ్రామం, మర్రిపాలెం, ఆర్.ఎస్.నెం.40/4 లోని 0.11 సెంట్లు లేదా 0.044 హెక్టార్లు విస్తీర్ణం గల నివాస స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2427/2008, తేది.25.07.2008 ప్రకారం తాడి మోహన కృష్ణ, తండ్రి : దేముళ్ళ నాయుడు గారి పేరున కలదు. **హద్దులు (సేల్ డీడ్స్ ప్రకారం): తూర్పు :** కాలువ, **పడమర :** దుళ్ళ రాము గారి భూమి, **దక్షిణం :** దుళ్ళ దుగ్గాలు గారి భూమి, **ఉత్తరం :** గోర్జా.

తేది : 01-06-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం-03

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, వాహనముల తనిఖీ కొరకు : 79951 98451

ఇ-వేలం ద్వారా వాహనముల అమ్మకం (హైపోథికేషన్)

ఋణగ్రహీత పేరు : మెస్సర్స్ విజయ లాజిస్టిక్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీమతి జనుమల విజయ సుందరి, ఎస్ఎఫ్-ఎ 181, ఆటో నగర్, ఎన్ఆర్ఎమ్‌టి దగ్గర, విశాఖపట్నం-530012. ప్రొప్రయిటర్ & హామీదారు: శ్రీమతి జనుమల విజయ సుందరి, భర్త : పల్లెకొండ క్రాంతి ప్రకాష్, ఇ.నెం.5-25-36, ఆటో నగర్, గాజువాక, విశాఖపట్నం-530012. హామీదారు: శ్రీ పల్లెకొండ క్రాంతి ప్రకాష్, తండ్రి : ఇస్సాక్ ప్రకాష్ కుమార్, ఇ.నెం.5-25-36, ఆటో నగర్, గాజువాక, విశాఖపట్నం-530012.

క్ర.సం.	వాహనము నెం.	కంపెనీ / ఫ్యూయల్ / మోడల్	కలర్ / కి.మీ.	కనీసపు ధర	ధరావత్తు
1	AP 39 VC 1248	MAHINDRA FURIO 17 D BS6 49 D HW2 / DIESEL / 2023	C1GLDNBRWN / 23,580.8 KM	Rs.16,50,000/-	Rs.1,65,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 23-06-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥04-00 గం॥ల వరకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) వాహనములను "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో వేలం రద్దు చేయబడును మరియు ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) ఐడెంటిఫికేషన్ రుజువు (కెవైసి) అనగా స్వయం ధృవీకతతో ఆధార్ కార్డు / ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ వగైరా కాపీ జతపరచవలెను. ఇవి లేనిలో బిడ్డు తిరస్కరణకు గురికాగలదు. 5) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయి